
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


ఆదివారం 20 ఏప్రిల్ 2025


# నీటి సంరక్షణ కోసమే వాటర్ షెడ్ పథకాలు

## :మంత్రి దామోదర్ రాజనర్సింహ



- వాటర్షెడ్ పథకాలతో ఎనిమిది గ్రామాల స్వరూపాలు మారుతాయి.
- పది కోట్ల 58 లక్షలతో కోహీర్ మండలంలోని పీచర్యాగడ్ వాటర్షెడ్ పథకం. స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.58 కోట్ల రూపాయల చెక్కుల పంపిణీ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....నీరు లేనిది మానవ మనుగడ లేదని మానవ మునగడకు అవసరమైన నీటి సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం కోహీర్ మండలం పీచెర్యాగడ్ గ్రామంలో ప్రధానమంత్రి కృషి పించాయి యోజన 2.0 పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాలను జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాటర్షెడ్ కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల, జీవనోపాదుల పెంపుదల కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1 కోట్ల 56 లక్షల రూపాయల రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. పంచభూతాలలో భాగమైన నీరు భూమి సంరక్షించడం కోసం వాటర్ షర్ట్ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. వర్షపు నీటిని ఎక్కడికి అక్కడ భూమిలోకి ఇంకెలా కందకాలు చిన్న చిన్న చెక్ డ్యాములు నిర్మించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం వ్యవసాయ, వ్యవసాయ వ్యవసాయేతర రంగాల అభివృద్ధి కోసం వాటర్షెడ్ నిధులను కేటాయించి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు.

మిగతా 8లో

# రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 8లో

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



- సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు
- నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు : భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 4లో



# నూతన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-భూభారతి తో రైతులకు సత్వర న్యాయం జరుగుతుంది : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





మిగతా 4లో

# 8మంది పేకాట రాయుళ్ల అరెస్ట్



మిగతా 4లో

## గజ్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖర్లు నిరసన కార్యక్రమం

**- స్లాట్ బుకింగ్ వద్దు పాత పద్ధతి ముద్దు దస్తావేజు లేఖర్లు ప్లకార్డ్ తో నిరసన**
**- స్లాట్ బుకింగ్ విధానం వల్ల ప్రజలకు ఇబ్బందులు**
**- దస్తావేజు లేఖరులుగా పనిచేస్తున్న వారికి ఉనికిని కోలిపోయే ప్రమాదం**





గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ విధానం వల్ల ప్రజలకు ఇబ్బందులు జరిగే ప్రమాదం ఉన్నదని, అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా దస్తావేజు లేఖరులుగా పనిచేస్తూ తమ ఉనికిని చాటుకున్న వారికి ఉనికిని కోలిపోయే ప్రమాదం ఉన్నదని దీనివల్ల వారి కుటుంబాల తో పాటు తమ వద్ద పనిచేస్తున్న సిబ్బంది కుటుంబాలు కూడా రోడ్డున పడే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియ రిజిస్టర్ కార్యాలయ కు మాత్రమే ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ తహసిల్దార్ కార్యాలయం బదిలీ కావడంతో దస్తావేజు లేఖర్లు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం వ్యవసాయేతర భూములను సైతం స్లాట్ బుకింగ్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగిస్తే దస్తావేజు లేఖర్ల ఉనికిని కోల్పోయి తమ కుటుంబాలతో పాటు తమ వద్ద పని చేసే సిబ్బంది కుటుంబాలు కూడా రోడ్డున పడే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం రోజున గజ్వేల్ పట్టణ కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో ప్లకార్డ్ తో నిరసన వ్యక్తం



చేశారు. స్లాట్ బుకింగ్ వద్దు పాత పద్ధతి ముద్దు అని నినాదంతో నిరసన వ్యక్తం చేసి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాలని సబ్ రిజిస్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ హమీద్, ఉపాధ్యక్షులు ధనుష్. కుమార్, ప్రధాన కార్యదర్శి మసూద్, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, ముఖ్య సలహాదారులు మల్లేశం, నరేందర్ తో పాటు కార్యవర్గ సభ్యులు జి. నవీన్ కుమార్, రసూల్, శ్రీనివాస్ గౌడ్, గోపాల్, ఇమ్రాన్, రాజేష్, కృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అసుపత్రి సిబ్బందికి బకాయి పడిన జీతాలు వెంటనే ఇవ్వాలి

**: సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య - కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా**

గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని అతిథి అసుపత్రి లో పనిచేస్తున్న డాక్టర్స్, నర్స్, పారామెడికల్ హౌస్ కీపింగ్ తదితర రూపాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ బకాయి ఐదు నెల జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అసుపత్రి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున గజ్వేల్ పట్టణంలో ఉన్నటువంటి కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆఫీసులో వినతిపత్రం అందజేయడం జరిగింది మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిథి అసుపత్రి లో గత సంవత్సర కాలంగా వేతనాలు సరైన టైంలో ఇవ్వకుండా కాలయాపన చేస్తూ గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. వేతనాలు లోకల్ సమస్యలపై అసుపత్రి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన అసభ్యంగా దూషిస్తూ బెదిరింపులకు పాల్పడడం జరిగిందని మహిళలని చూడకుండా మందిలో దూర్భాషలాడుతూ వేధింపులకు పాల్పడడం జరిగిందని అన్నారు. గత రెండు రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్లో చర్చలు జరిగిన యజమాన్యం నాలుగు విడతలుగా ఇస్తామని తెలిపిన మరలా అసభ్యత మాటలు మాట్లాడుతూ కురిచేయడం



చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ స్వామి, డాక్టర్లు యుగేందర్, సంతోష్, హరిశంకర్, రాజు, జమీర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బానిస బతుకులను విముక్తి చెసిన మహనీయులు

**: డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

రామాయంపేట మేజర్ న్యూస్ : బుద్ధుడు,అశోకుడు, మహాత్మ జ్యోతి రావు పూలే,అంబేద్కర్ జగ్జీవన్ రామ్, తదితర మహనీయులు దళిత బహుజనుల బానిస బతుకులకు విముక్తి కల్పించారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.శనివారంనాడు నిజాంపేట మండల కేంద్రము లోని వంజర సంఘం లో మహనీయులు జయంతోత్సవ సభ ను దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మహనీయుల త్యాగల వల్ల నే దళిత బహుజనుల బతుకు లలో వెలుగులు నింపారన్నారు.మహనీయులు పోరాటం చేయకపోతే మనకు హక్కులు అమలులోకి వచ్చెవి కావన్నారు.మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ సమాజ మార్పు కొసం పని చెయాలన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలన్నారు.ఉన్నత చదువులు చదువుకునె విధంగా ప్రొత్సాహించాలని ప్రభుత్వం అమలు చెస్తున్న అంబేద్కర్ విద్యానిధి,బెస్ట్ అవలెబుల్ తదిత పథకాలను సద్వినియోగం చెసుకొవాలన్నారు. ఈ సభలో భారత రాజ్యాంగ పిఠిక ను ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,యం అర్పిఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గురుగుల శ్రీనివాస్, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులుఎల్లం. లద్దరాజగొపాల్,వార్డన్ శ్రీ



నివాస్,మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబు,dbf చంద్రం, జనగామస్వామి, బ్యాగారీ రాజు, కొమ్మాటరామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన పుల్కల్ సెక్రటరీ





రెండు రోజులుగా నీళ్లు తాగడానికి రావడం లేదని గ్రామస్తుల ఆందోళనఒక 2 గంటలో నీళ్లు వచ్చే విధంగా చేసిన ఆర్ డబ్ల్యు ఏఈ నాగసాయి గ్రామ సెక్రెటరీ కాంగ్రెస్ నాయకులు పుల్కల్ మేజర్ న్యూస్బీ మండల కేంద్రం పుల్కల్ ల గత రెండు రోజులుగా మంచినీటి సమస్య తలెత్తింది గ్రామస్తుల ప్రకారం పాత గ్రామంలోకి తాగడానికి నీళ్లు రావడంలేదని గ్రామస్తులు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు విషయం తెలుసుకున్న గ్రామ సెక్రెటరీ గ్రామంలోని సమస్యను వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న వాళ్ళు చెడిపోవడం వల్ల నీళ్లు రావడంలేదని దాని బాగు చేయించి ఆర్డబ్ల్యూఏఈ నాగసా యి గ్రామ సెక్రెటరీ ప్రవీణ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి పాత గ్రామంలోకి మంచినీరు వచ్చే విధంగా చేశారు చిన్న కారణాలవల్ల మంచినీటి ఎద్దడి తలెత్తిందని త్వరలోనే అన్ని కాలనీలోకి మంచినీరు వచ్చే విధంగా చేస్తానని ఆర్ డబ్ల్యు ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎట్టి శ్రీనివాస్, సత్య సాయి లైన్మెన్ కృష్ణ, పిట్టర్ బెస్త పాండు, బోయిన్ ప్రవీణ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాయికోడ్ చౌరస్తాలో ఘనంగా రన్ ఫర్ జీసస్ వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని గుడ్ ఫ్రైడే, సందర్భంగా ఈస్టర్ పండుగలను. పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాల సంఘాల క్రైస్తవులు, యు-ువకులు కలిసి శనివారం నాడు ఘనంగా రన్ ఫర్ జీసస్ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు రాయికోడ్ చౌరస్తా నుండి



రాయికోడ్ మండల కేంద్రం వరకు ఏసుక్రీస్తు ప్రభువు వారి పునరుద్ధానాన్ని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో ప్రతి ఒక్కరూ మెలగాలనే ఏసు క్రీస్తు సందేశాన్ని చాటిచెబుతూ శాంతియుతంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈయొక్క కార్యక్రమంలో , వివిధ గ్రామాల దైవజనులు మరియు క్రైస్తవులు యువకులు పాల్గొన్నారు.

## 27న మోడల్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఈనెల 27వ తేదీన ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు.ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు, ఏడు నుంచి పదో తరగతి వరకు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు.విద్యార్థులు ఆన్లైన్లో telanganams.cgg.gov.in వెబ్సైట్లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

# ఉద్యమస్ఫూర్తితో వరంగల్ సభకు తరలిరావాలి : ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభకు ఉద్యమస్ఫూర్తితో ప్రతికార్యకర్త వరంగల్ ఎల్కతుర్తి సభకు తరలిరావాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి,బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాఫ్ రెడ్డి అన్నారు.శనివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని కోల అంజయ్య ఫంక్షన్ హాల్లో కుకునూరుపల్లి మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించివారు మాట్లాడుతూ,ప్రతి గ్రామం నుండి ఉప్పెనల గులాబీ దండు కదలాలి వరంగల్ సభకు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం కుకునూరుపల్లి మండల ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి మండల సాధనను కెసిఆర్ మీకోసం ఆలోచించి నూతన మండలాన్ని ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు.గత కాంగ్రెస్ పార్టీ 70సంవత్సరాలు పరిపాలనలో అభివృద్ధి సంక్షేమ శూన్యం,కాంగ్రెస్ పార్టీ మార్పు మార్పు తీసుకొస్తామని చెప్పి ఏ మార్పు తీసుకొచ్చారో తెలంగాణ ప్రజలు గమనించాలని తెలిపారు.బిజెపి ఎంపీ రఘునందన్ రావు ఇక్కడ అని ప్రశ్నించారు.ప్రజల ఓట్లతో గెలిచే ప్రజల మధ్యకు రాకుండా అభివృద్ధి చేయకుండా ముఖం చాటేస్తున్న బిజెపి ఎంపీ,రాజకీయాలంటే జేబులు నింపుకోవడం అవినీతికి పాల్పడడం జరుగుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల కాలంలో హామీలను తుంగలో తొక్కుతున్నారు.ఆరు గ్యారెంటీలను



విస్మరించి ప్రజాపాలన అని తెలంగాణ ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారు.ఈకార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ వైస్ ఎంపీపీ భగవాన్, ఎన్ఆర్ఈజీఎస్ కౌన్సిల్ మెంబర్ కోలా సద్గున రవీందర్,సీనియర్ నాయకులు భద్రప్ప లక్ష్మణ రాజు కో ఆప్షన్ నెంబర్ అజీముద్దీన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లం ఐలయ్య బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పిఎసిఎస్ డైరెక్టర్లు ఆత్మ కమిటీ డైరెక్టర్లు కో ఆప్షన్ నెంబర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దైనందిన జీవనశైలిలో పరిపూర్ణ ఆరోగ్య చిట్టిచిట్కాలు ఈ నెల 22,23న

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...పరిపూర్ణ ఆరోగ్యపరిరక్షణ మన చేతలతో.మన శ్రేయస్సు -సమాజ శ్రేయస్సు -లోక శ్రేయస్సు.స్వీయ ఆరోగ్యపరిరక్షణ తో దేశ శ్రేయస్సు..దైనందిన జీవనశైలిలో పరిపూర్ణ ఆరోగ్య చిట్టిచిట్కాలు ఈ నెల 22,23న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సంపూర్ణ ఆరోగ్యం పై అవగాహన సదస్సుమెదక్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈ నెల 22,23 న ఫిజియోలాజీ డిపార్మెంట్ ప్రొఫెసర్ శాంత కుమారి ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్యం పై గొప్ప సదస్సు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో అనారోగ్యాలు దరి చేరకుండా తీయనుకోవలసిన జాగ్రత ల పై సలహాలు సూచనలు అందిస్తామని అన్నారు.ముఖ్యం గా నేటి జీవన విధానం లో వంటిల్లే ఆరోగ్యశాల అని, ప్రతి ఒక్కరు ధ్యానం,, ప్రాణాయామము, యోగ, నడక జీవితం లో ఒక భాగం చేయనుకోవాలన్నారు. భోజనం సరైన సమయం లో తినాలని, ప్రొద్దున్నే లేచి నడక అలవాటు చేయనుకోవడం వలన సూర్యరష్మీ తో విటమిన్ డి లభించి ఎముకలు దృడంగా ఉంటాయన్నారు. మన దిన చర్య పైనే మన ఆరోగ్యం ఆధార పడీ ఉంట్టుదని కాబట్టి సరైన నిద్ర, కూడా అవసరమన్నారు.మెడికల్ కాలేజీ ప్రారంబించిన 6 నెలల్లో ఇటువంటి గొప్ప కార్యక్రమం చేపట్టడం మొదటిసారి.అని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొని అవగాహనా పొందాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుమంత్ తదితరులు పాల్గొంటారు.

# బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : ఈనెల 27న వరంగల్లో నిర్వహిస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేటలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.. ప్రజలకు అబద్ధాలు చెప్పి ఆరు గ్యారెంటీలు ఇస్తామని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించి ఎన్నికల్లో గెలిచారని విమర్శించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 16 నెలలలోని దాదాపు కోటి 65 లక్షల అప్పు తీసుకువచ్చిందని పేర్కొన్నారు.. రజతోత్సవ సభకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాయకులు కార్యకర్తలు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటానని వారికి ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకునేందుకు తాను సిద్ధంగా ఉంటానని కార్యకర్తలకు సూచించారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. నాయకులు సురేష్ గౌడ్ దత్తు జంగం రాఘవులు లింగయ్య .. ప్రకాష్ వెంకట్ రెడ్డి.. నీల కంటి విఠల్.. సుభాష్.. ఆయా గ్రామాల వి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఏసుక్రీస్తు బోధనలు

## ఏసు ప్రభువు పుట్టుక ప్రపంచ శాంతికి దోహదం : గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ మేజర్ న్యూస్ : మానవాళి మనుగడకు ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిగా నిలుస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ఇందిరా పార్కు చౌరస్తా నుండి ప్రజ్ఞాపూర్ వరకు ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏసుక్రీస్తు పుట్టుక లక్ష్యం మానవుడిని పాపాల నుండి విముక్తి చేయడం, సర్వ మానవుల పాపాలను తనపై వేసుకొని సిలువతో మృతి చెంది ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. ఏసుక్రీస్తులోని సేవా భావం, నిష్కల్మషత్వం, త్యాగనిరతి, ప్రేమానురాగం, క్షమించే తత్వం మానవాళికి మార్గదర్శకంగా నిలిచినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా ఏసుక్రీస్తు విశ్వవ్యాప్తం పొంది, సార్వభౌమత్వ స్థానం పొందినట్లు చెప్పారు. అయితే సృష్టికి మూలమైన ఏసు ప్రభువు తన పునరుత్థానం ద్వారా కొత్త సృష్టికి మూలంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. కాగా పాప ప్రక్షాళన కోసం దేవుని బిడ్డగా జన్మించిన ప్రభువు తన జీవితాన్ని త్యాగం చేయగా, ఏసుక్రీస్తు జన్మించిన బెత్లెహేమ్, జెరూసలాం పవిత్ర స్థలంగా రూపుదిద్దుకున్నట్లు






చెప్పారు. అయితే క్రీస్తుపై నమ్మకం ఉంచడం ద్వారా నిత్య జీవనంలో నిత్య ఆనందం పొందవచ్చని ప్రజల నమ్మకం, భావనగా ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు రూబెన్, బాపురెడ్డి, ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా నేత సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, గాడి పల్లి శ్రీను .సూకేందర్ రెడ్డి, యాదగిరి, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కంఠా రెడ్డి



చిన్నశంకరంపేట మేజర్ న్యూస్ : శుక్రవారం సాయంత్రం చిన్న శంకరం పేట మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో కరంట్ షాక్ తో మృతి చెందిన క్యాసారం దాసు కుటుంబ సభ్యులకు శనివారం నాడు మెదక్ నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి రూ 5000 లు ఆర్థిక సహాయన్ని గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ప్రతినిధుల ద్వారా అందజేశారు ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్ మధు పటేల్ చాకలి నరేష్. పుల్లగాల్ల పోచయ్య కొంగరి సంజీవ్ రమేష్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం

గజ్వేల్,మేజర్ న్యూస్: గజ్వేల్ పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు వేళయింది.సోమవారం అధ్యాయనోత్సవాలతో



ప్రారంభమయ్య వేడుకలు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఆలయ ప్రాంగణమంతా సుందరంగా ముస్తాబయింది.వెంకటేశ్వర స్వామి కళ్యాణం కనుల పండువగా జరగనుంది అని ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,కలియుగ వైకుంత వాసుడు శ్రీవెంకటేశ్వర స్వామి కరుణకటాక్షాలతో అందరూ బాగుండాలని గజ్వేల్ లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ప్రారంభమై ఐదు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు మహాఅన్నదాన ప్రసాదం తీర్థ ప్రసాదాలతో వితరణ కార్యక్రమం జరుగుతుందని బ్రహ్మోత్సవా వేడుకల్లో అధిక సంఖ్యల భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటూ ఆలయ దాతల సహకారంతో దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆలయ నిర్మాణంలో భాగంగా భాగస్వాములు కావాలని అనుకునేవారు ఆలయ కమిటీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్



సుభాష్ చంద్రబోస్, పద్మశాలి పట్టణ అధ్యక్షుడు రాజారాం,టిఎండి లక్ష్మణ్,ఎడెల్లి శ్రీనివాస్,అత్తెలి కిషన్, రాజు గౌడ్,తిరుపతి రెడ్డి,గాడి పల్లి శ్రీనివాస్,నాగరాజు,నిమ్మ రమేష్, నేతి శ్రీనివాస్,దొంతుల సత్యనారాయణ, సురేష్,మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

◆ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు. ◆ నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం. ◆ ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు : భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.శనివారం శివంపేట మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు



పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం




ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ దస్సులలో స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నూతన భూభారతి చట్టాన్నిరైతుల సద్వినియోగం చేసుకోవాలి

## -భూభారతి తో రైతులకు సత్వర న్యాయం జరుగుతుంది : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

పుల్కల్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక భూభారతి 2025 చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భూభారతిపై రెవెన్యూ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నూతన భూ చట్టానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూభారతి రైతుల భూ సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడతాయన్నారు. భూభారతి చట్టాన్ని ఇతర రాష్ట్రాల, రెవెన్యూ



చట్టాలను పరిశీలించి దాదాపు రెండు సంవత్సరాలుగా చాలామంది మేధావులు, రైతులు, రైతు సంఘాల నాయకులను సంప్రదించిన అనంతరం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారన్నారు. భూభారతిలో చాలా రికార్డులో పేరు మార్పు, నూతన పౌతి లాంటివి 30 రోజుల్లో పరిష్కారం అవుతాయన్నారు. భూ రికార్డుల్లో పేరు మార్చడం కోసం నూతన నోటీసు విధానం అమలులో ఉందన్నారు. గత భూ చట్టాల్లో ఈ నోటీసు విధానం లేదని గుర్తు చేశారు. రైతుకు ఏదైనా భూ సమస్య వచ్చినప్పుడు స్థానిక తహసిల్దార్ ద్వారా పరిష్కరించవచ్చని, తాహసిల్దార్ సమాధానానికి తృప్తి చెందని రైతు, ఆర్డిఓ




ద్వారా పరిష్కరించవచ్చు అన్నారు. ఒకవేళ ఆర్డీవో ద్వారా పరిష్కారం కాని యెడల కలెక్టర్ కు సమస్య విన్నవించవచ్చని, కలెక్టర్ ద్వారా కూడా కాని యెడల రైతు ల్యాండ్ ట్రిబ్యునల్ లో పరిష్కారం దొరికేలా ఈ చట్టంలో అవకాశాలున్నాయన్నారు. రైతుకు భూ సమస్యలను రెవెన్యూ కోర్టు ద్వారానే పరిష్కారం అయ్యేలా ఈ చట్టం లో ఉందన్నారు. రైతు సమస్యకు ఒక నెల నుంచి రెండు నెలల లోపల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులకు భూభారతి చట్టంపై ఎలాంటి సందేహాలు ఉన్న నీవృత్తి చేయాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. అనంతరం పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిని, స్టోర్ రూమ్ పరిశీలించారు. మెనూ అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా మెనూ అమలు చేయాలని కస్తూరిబా పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవో పాండు, తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో, ఎంఈఓ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, రైతు సంఘం నాయకులు, మాజీ ఎంపీటీసీలు ,సర్పంచులు, రైతులు,రెవెన్యూ అధికారులు,వ్యవసాయఅధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు మరియు గ్రామాలకు చెందిన మొత్తం సీఎంఆర్ఎఫ్ 150 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఖేడ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ద

# 8మంది పేకాట రాయుళ్ల అరెస్ట్



తూప్రాన్ మేజర్ న్యూస్తూప్రాన్ సర్కిల్ పరిధిలో మనోహర బాద్ మండలం జీడిపల్లి శివారులో ఉన్న వింటర్ గ్రీన్ ఫాం హౌస్ లో కొనసాగుతున్న పేకాట స్థావరంపై రహస్యంగా అందిన సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం తూప్రాన్ సీ.ఐ రంగ క్రిష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక దాడి చేసి పేకాట ఆడుతున్న 8మందిని అదుపులోకి తీసుకున్నారు. పేకాట స్థావరం వద్ద నుంచి 3 కార్లు, 8సెల్ ఫోన్లు,11,580 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు మనోహరబాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్ పేర్కొన్నారు.

# సీఎం పై తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు



జిన్నారం మేజర్ న్యూస్:డిగ్ టీవీ పేరడీ, డిగ్ టీవీ తెలుగు ఎక్స్ ఖాతా సోషల్ మీడియా అకౌంట్లో ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి వీడియోలు ఫోటోలను మార్ఫింగ్ చేస్తు తప్పుడు పనికిమాలిన సమాచారాన్ని పోస్ట్ చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పోలీసులను ఆశ్రయించారు. బాధ్యతాయుత పదవిలో ఉన్న ముఖ్యమంత్రిపై అనుచితంగా వ్యవహరిస్తూ గౌరవ భంగం కలిగిస్తున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని సిఐ ఎం.రవీందర్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు పులగుర్ల లక్ష్మారెడ్డి, వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, సోయాల్, పాండు, సీనియర్ నాయకులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట రామోజీ పల్లి చీలపల్లి గ్రామాలలో .. ఐకెపి ఆధ్వర్యంలో జూకల్ వీరోజి పల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని సూచించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విడతలవారీగా అన్నింటిని నెరవేర్చడం జరుగుతుందన్నారు.. రైతులకు ఇప్పటికే రుణమాఫీ రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.. నిరుద్యోగుల కోసం ప్రభుత్వం యో వికాస్ పథకం ద్వారా వారికి దాదాపు నాలుగు లక్షల రూపాయల వరకు అందించడం జరుగుతుందన్నారు.. అనంతరం పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్



శ్రీనివాస్ ఎంపీడీవో విఠల్ రెడ్డి.. నాయకులు పిఏసిఎస్ చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి.. దానం పల్లి నారా గౌడ్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. సుభాష్ గౌడ్. ఆకుల శ్రీనివాస్. అంజిరెడ్డి గంగారెడ్డి.. లక్ష్మణ్ పి ఎ సి ఎస్ సి ఓ రవీందర్.. ఐకెపి ఏపిఎం గోపాల్.. ఆయా గ్రామ గ్రామాలలో కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం దగ్గర శనివారం మనూర్ నగల్ గిద్ద ఉమ్మడి మండలలో మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జొన్నల కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం



ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు గిట్టుబాటు ధరను అందించి పంటలను కొనుగోలు చేస్తామని జొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర 3371రూపాయలతో కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే గారు అన్నారు రైతుల గురించి గతంలో ఏ ప్రభుత్వం పట్టించుకున్నా పాపన పోలేదని రైతుల కోసం వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ద్వారా అందిస్తున్నామని అలాగే గ్రామాలలో 70 శాతం వరకు రైతులకు రుణమాఫీ జరిగిందని కావాలని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు కానీ మనమందరం వారి తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని మరియు రుణమాఫీని ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని ఈ సందర్భంగా





ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ రావు పాటిల్ పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి విఠల్ రావు పాటిల్, అనిల్ పాటిల్, మాజీ రాఘవ చారి, ఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దా రెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి శ్రీకాంత్, రెడ్డి,మోహన్ రెడ్డి, సంగ రెడ్డి, పండరి తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ పక్వాడ్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని జూకల్ శివారులో గల ఆడిటోరియంలో శనివారం పోషన్ పక్వాడ్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథులుగా హాజరైన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు మొదటి అడుగు అని అంగన్వాడీ టీచర్ల చేతిలో ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు 11-18 సంవత్సరాల కిశోర బాలికలు గర్భిణీలు బాలింతలు పిల్లలు వీరికి ఎటువంటి పోషకాహారం తీసుకోవాలో వాటి పైన అవగాహన కల్పించారు 11-18 సంవత్సరాల కిశోర బాలికలు రోజు ఆకుకూరలు పప్పులు, గుడ్లు, పండ్లు చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. కిశోర బాలికలు మంచి ఆహారం తీసుకోవాలి 18 సంవత్సరాల పూర్తి అయ్యేవరకు పెళ్లి చేయకూడదని సూచించారు ప్రతి ఆడపిల్ల డిగ్రీ పూర్తి అయ్యే వరకు చదివి తీరాలని గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు తీసుకునే ఆహారంలో గుడ్లు పాలు ఆకుకూరలు, పప్పులు చిరుధాన్యాలు ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రపాలు తాగించాలని చెప్పారు ముర్రపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని వివరించారు బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని ఆరు నెలలు నిండిన వెంటనే అనుబంధహారం ప్రారంభించాలని అనుబంధ ఆహారంలో మన ఇంట్లో నిలువ ఉండే బియ్యం పెసరపప్పు రవ్వలాగా చేసి జావా రూపంలో తీసుకోవాలని సూచించారు మరియు అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు మరియు చిన్నపిల్లలకు పౌష్టికాహారంలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని చెప్పారు, అంగన్వాడీ టీచర్లు వారి విధులను సక్రమంగా నిర్వహించి పిల్లల భవిష్యత్తుకు తోడ్పడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి సూచించారు ఇప్పుడున్న అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు మొత్తం గతంలో మా నాన్న స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి మరియు సురేష్ కుమార్ శేట్కర్ పార్లమెంట్ సభ్యులు ఉన్నప్పుడు అంగన్వాడీ టీచర్ల నియామకం ఎక్కువ మొత్తంలో జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు గుర్తు చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అంగన్వాడీ కేంద్రాలు మొత్తం భ్రష్టు పట్టించి సరైన పోషక ఆహారాలు ఇవ్వలేదని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బి డబ్ల్యు లలిత కుమారి సిడిపిఓ సుజాత సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు గర్భిణీ స్త్రీలు పిల్లలు ఏ స్కూల్ పిల్లలు, మరియు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి మనూర్



# ట్వినింగ్ పోగ్రామ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి









నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల కేంద్ర పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలలో శనివారం ట్వినింగ్ పోగ్రామ్ లో పాల్గొని పోస్టర్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థులకు ఆట పోటీల శిక్షణ మరియు వివిధ నైపుణ్యాలకు సంబంధించి శిక్షణ నవోదయ ప్రవేశ పరీక్ష ఖై ప్రత్యేక శిక్షణ లాంటి అనేక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచులు బ్రహ్మానందరెడ్డి ప్రభాకర్ రెడ్డి,విఠల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాశరావు పాటిల్ జ్ఞానేశ్వర్ పాటిల్ మాజీ సర్పంచ్ పల్లవి పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# సత్వరమే పెండింగ్ పనులు పూర్తి చేయాలి

## : వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...అందోల్ లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ,నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాలలో ఉన్న తరగతి గదులు, డైనింగ్ హాల్, హాస్టల్, ల్యాబులు, బిల్డింగు, ప్రహరీల నిర్మాణాన్ని తిరుగుతూ పరిశీలించారు.ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూల్యాబులో ఏసీలు ఏర్పాటు చేయాలని కోరిన స్టూడెంట్స్, సానుకూలంగా స్పందించి అధికారులను ఆదేశించారు.కళాశాల చుట్టూ కలియతిరిగిన మంత్రి, కాలేజీ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం





చేశారు.వారం రోజుల్లో మళ్లీ వస్తానని, కాలేజీ పరిశుభ్రంగా ఉండకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.కాలేజీ వెనకాల కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలన్నారు.కాలేజీ గ్రౌండ్లో పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.కాలేజీ, స్కూక్ కిచెన్లను, ఆహార సామాగ్రిని పరిశీలించారు.నర్సింగ్ స్టూడెంట్స్ కాలేజీ నుంచి హాస్పిటల్కు, హాస్పిటల్ నుంచి కాలేజీకి వెళ్లడానికి కొత్త బస్సు ఏర్పాటు చేయిస్తానని హామి ఇచ్చిరూ.జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 50 బెడ్ల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, వంద బెడ్ల ఏరియా హాస్పిటల్, నర్సింగ్ కళాశాల భవనాలను పరిశీలించారు.

పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని, విద్యార్థులు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకోవాలని, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏం సమస్యలున్నాయి, ఏం కావాలో నాకు చెప్పాలని తానే స్వయంగా విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాననిఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్,ఆధ్వర్యంలో మల్లారెడ్డి దావఖాన మేడ్చల్ సహకారంతో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక తహసిల్దార్ రమ్యశ్రీ, ఎస్ఐ రాజేష్,ల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో ఉచితంగానే బీపీ,షుగర్, కంటి, చెవి,గొంతు,వరిబీజం,సంబంధించిన సమస్యల పట్ల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 250 నుండి 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా టాబ్లెట్లను అందించామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగానే శస్త్ర చికిత్సలు ఆపరేషన్ చేయించడానికి వీలుగా మల్లారెడ్డి హాస్పిటల్ వారి






ఉచిత బస్సు ప్రయాణం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియం చేసుకోవాలని తెలిపారు.ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథఏఈ బిక్షపతి, ఆర్ ఐ ఇమాద్,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, కాంగ్రెస్ నాయకులు మసూద్ అలీ,మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,భాస్కర్ గౌడ్, మహేందర్ రెడ్డి,, లింగం గౌడ్,రాజిరెడ్డి,శామల మహేష్,చింతల నాగరాజు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు దామోదర్,తిరుపతి గౌడ్,శివ కుమార్, డాక్టర్లు భరత్,రమ్య, స్వాతి,హర్షిత, వెంకట కృష్ణ సాయి, సంకల్ప గుప్త, మార్కెటింగ్ మేనేజర్ హరికృష్ణ, రవికాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల బిఆర్ఎస్ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే చింత సమావేశం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సదాశివపేట పట్టణ శివారులో సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలకు కేసీఆర్ బహిరంగ సభకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. కేసీఆర్ బహిరంగ సభ సమయాన్ని గ్రామ మండల స్థాయిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లు అంటించాలని చింత కోరారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెద్దగొల్ల ఆంజనేయులు, అరిఫోద్దీన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గడీల సుధీర్ రెడ్డి, మల్ల గౌడ్, మాజీ ఎంపీపీ కృష్ణయ్య, లక్ష్మారెడ్డి, యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్, మహిళా అధ్యక్షురాలు అల్లం లలిత, మైనార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దగొల్ల శ్రీహరి, తాజా మాజీ ఎంపిటిసిలు



మాధవరెడ్డి, సంతోష్ గౌడ్, రాములు, మన్నెభాస్కర్, రవి, తాజా మాజీ సర్పంచులు శ్రీనివాస్, నల్లుల కుమార్, హనుమంత్ రెడ్డి, శేఖర్, మాణిక్, కరుణాకర్, సంగమేశ్వర్, రాములు, నాగేష్, అంజన్న, నాయకులు శివకుమార్, జానీమియా, చోటు మియా, లక్ష్మణ్, మల్లేశం, బసవరాజ్, శ్రీశైలం, మన్సూర్, బాబు మియా, యాదయ్య, సురెడ్డి, వీరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగా చిత్రపటానికి పాలభిషేకం



రామాయంపేట మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం కు కృతజ్ఞతలు తెలుపుతూ నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి టపాకాయలు పేల్చి సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగల కొరకు అనునిత్యం పోరాడుతున్న మందకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు జోగేలి రాజు,మల్లేశం, మేకల మల్లేశం,నర్సింలు, కుమార్, పౌలు,వెంకటస్వామి, మైసయ్య,పవన్ కళ్యాణ్,రాజు,రవి, ప్రశాంత్, రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాస్కూల్ డే అన్యువల్ డే నిర్వహించారు






మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని అంగన్వాడి టీచర్ మీనాక్షి ఆధ్వర్యంలో అంగన్వాడి స్కూల్ అన్యువల్ డే ఘనంగా నిర్వహించారు చిన్నచేల్మెడ గ్రామంలో స్కూల్ డే అనువల్ డే ఘనంగా వేడుకలు జరుపుకున్నారు పిల్లలు ప్రదర్శనలు చూసి తల్లిదండ్రులు ఎంతగానో సంబరపడ్డారు పిల్లలు ,ఆటలు పాటలు, నృత్యాలు తో అందర్నీ అలరించారు పిల్లలు చేసే చిన్న చిన్న ఆటలు పాటలతో చాలా అందంగా ఉంటాయి పిల్లలు చేసే పనులు చిలిపితనం ఉంటుంది కూడా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయభాస్కర్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ, ప్రాథమిక పాఠశాలప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు స్వప్న, అంగన్వాడి సూపర్వైజర్ శైలజ, పంచాయతీ కార్యదర్శి కిరణ్, వీరన్న , జి, రాములు, శ్రీధర్, హెల్త్ డిపార్ట్మెంట్ నర్సింలు ఏఎన్ఎం స్వరూప, పాల్గొన్నారు

# అగ్నిమాపక వారోత్సవాలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఈరోజు శనివారం నాడు అగ్నిమాపక కేంద్రం సదాశివపేట తరపున జడ్పీహెచ్ఎస్ ఆరూర్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలో అగ్ని ప్రమాదాలను ఏ విధంగా నివారించాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉ పాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు అనేక విషయాలపై సందేహాలను నివృత్తి చేసుకోవడంలో ఆసక్తి కనబరిచారు. మరియు నూతన ఫైర్ టెండర్ను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బిక్షపతి, సిబ్బంది రవికుమార్, నవీన్ గౌడ్ రాజ్ కుమార్ శ్రీశైలం పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ఏర్పాట్లు :కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి

**- వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, సీతక్క - పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. - జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారూ**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి సంబంధిత శాఖల మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల గురించి కలెక్టర్ ,మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో మొత్తం 218 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదనీ అందులో %ఆనెజూ 107, జూఖఎం 88, ఎఎం 21 టజూశీ% :02 కేంద్రాలో ప్రస్తుత సీజన్ లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 95,687 ఎకరాలలో రైతులు వరి ధాన్యం పంట పండించచారనీ ఇందులో దొడ్డు రకం ధాన్యం 88,033 ఎకరాలలో మరియు సన్న రకం ధాన్యం 7654 ఎకరాలలో పండించారాని తెలిపారు.






సంగారెడ్డి జిల్లాలో వరి ధాన్యం దిగుబడి అంచనా:2,07,456 మెట్రిక్ టన్నులు (దొడ్డు ధాన్యం:1,93,677 మెట్రిక్ టన్నులు, సన్న ధాన్యం:13,779 మెట్రిక్ టన్నులు),1,52,000 %వ్ం% దొడ్డు ధాన్యం మరియు 2,000 %వ్ం% సన్న ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా కొనుగోలు చేయవచ్చు అని అంచనా వివరాలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పుల్కల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో పలు రెవెన్యూ రికార్డు లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, ఆర్డీఓ పాండు, జిల్లా వ్యవసాయ అధికారి శివ కుమార్,పుల్కల్ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతులకు సత్వర న్యాయం

## భూభారతితో భూ రికార్డులు పటిష్టం నూతన భూభారతి చట్టాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి...పుల్కల్ మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక భూభారతి 2025 చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భూభారతిపై రెవెన్యూ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం



ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నూతన భూ చట్టానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూభారతి రైతుల భూ సమస్యలు త్వరితగతిన సులభంగా పరిష్కరించబడతాయన్నారు. భూభారతి చట్టాన్ని ఇతర రాష్ట్రాల, రెవెన్యూ చట్టాలను పరిశీలించి దాదాపు రెండు సంవత్సరాలుగా చాలామంది మేధావులు, రైతులు, రైతు సంఘాల నాయకులను సంప్రదించిన అనంతరం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారన్నారు. భూభారతిలో చాలా సులభతరంగా రైతు సమస్యల్నిపరిష్కరించవచ్చున్నారు. రికార్డులో పేరు మార్పు, నూతన పౌతి లాంటివి 30 రోజుల్లో పరిష్కారం అవుతాయన్నారు. భూ రికార్డుల్లో పేరు మార్చుడం కోసం నూతన నోటీసు విధానం అమలులో ఉందన్నారు. గత భూ చట్టాల్లో ఈ నోటీసు విధానం లేదని గుర్తు చేశారు. రైతుకు ఏదైనా భూ సమస్య వచ్చినప్పుడు స్థానిక తహసిల్దార్ ద్వారా పరిష్కరించవచ్చుని, తాహాసిల్దార్ సమాధానానికి తృప్తి చెందని రైతు, ఆర్డీఓ ద్వారా పరిష్కరించవచ్చు అన్నారు. ఒకవేళ ఆర్డీవో ద్వారా పరిష్కారం కాని యెడల కలెక్టర్ కు సమస్య విన్నవించవచ్చని, కలెక్టర్ ద్వారా కూడా కాని యెడల



రైతు ల్యాండ్ ట్రిబ్యునల్ లో పరిష్కారం దొరికేలా ఈ చట్టంలో అవకాశాలున్నాయన్నారు. రైతుకు భూ సమస్యలను రెవెన్యూ కోర్టు ద్వారానే పరిష్కారం అయ్యేలా ఈ చట్టం లో ఉందన్నారు. రైతు సమస్యకు ఒక నెల నుంచి రెండు నెలల లోపల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులకు భూభారతి చట్టంపై ఎలాంటి సందేహాలు ఉన్న నీవృత్తి చేయాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. అనంతరం పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిని, స్టోర్ రూమ్ పరిశీలించారు. మెనూ అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా మెనూ అమలు చేయాలని కస్తూరిబా పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, రైతు సంఘం నాయకులు, రైతులు,రెవెన్యూ అధికారులు,వ్యవసాయఅధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వీరభద్రేశ్వరస్వామి కళ్యాణం, రథోత్సవ ఊరేగింపు మహోత్సవం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామికి వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించడం జరిగింది,అలాగే వీరభద్రేశ్వర మందిరం నుండి బసవేశ్వర మందిరం వరకు డప్పుచప్పుళ్ల తో పిల్లలు,పెద్దలు, యువకులు నృత్యాలు చేస్తూ ,పద్యాలు పాడుతూ,కేరళ సంప్రదాయ వాయిద్యాల తో పురవిధులగుండా వైభవోపేతంగా రథోత్సవ ఊరేగింపు నిర్వహించారు, అనంతరం వీరభద్రేశ్వర ఆలయ వద్ద బీరప్ప చరిత్ర లోని కళాకారులు వివిధ పాత్రలలో లీనమై బీరప్ప పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.

# గడ్డపోతారంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం లోని గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్ లో జిన్నారం గడ్డపోతారం బొల్లారం మున్సిపాలిటీల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆదర్శ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. 27వ తేదీన పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెల్లి సభను విజయవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దగా చేసిన విధానాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. మళ్లీ వచ్చేది గులాబీ సర్కార్ అని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ తోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ తల్లి అమరవీరుల స్తూపం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ని కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ ,రెడ్డి రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్, నాయకులు అంజయ్య యాదవ్, సోమిరెడ్డి, రాజేష్, మాణిక్యం యాదవ్, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మునిపల్లి మేజర్ న్యూస్ : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మక్తక్యాసారం గ్రామంలో శనివారం నాడు చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మక్తక్యాసారం గ్రామానికి చెందిన పట్లోళ్ల మల్లేశం (50) అనే వ్యక్తి వ్యవసాయం కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గ్రామ శివారులో గల ఓ ఫామ్ హౌస్ లో రుద్ర ప్లస్ బయో స్టిప్లమెంట్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో కడుపులో మంటలు భరించలేక అరుపులు చేస్తుండగా, అక్కడ చేన్లలో ఉన్న గ్రామస్తులు చూసి 108 అంబులెన్స్ లో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మల్లేశం మృతి చెందినట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

# భవిష్యత్తు తరాల కోసమే తపన

## ◆ భోజనంలో నాణ్యత పాటించకపోతే జైలుకే
## వచ్చే నెలలోపు పనులు పూర్తి కావాలి : ఆరోగ్యశాఖ మంత్రి దామోదర

ఆందోల్ మేజర్ న్యూస్ : భవిష్యత్తు తరాల కోసమే తన తపన అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేటలోని ప్రభుత్వ నర్సింగ్, మహిళా పాలిటెక్నిక్ కాలేజీలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఆడపిల్ల చదువుకుంటే కుటుంబ బాగుపడుతదాని, దాని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గం లో కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే నెలలోపు కళాశాలలో ఉన్న అసంపూర్తి పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థిణులతో మాట్లాడి వారి చదువులు, కాలేజీలు, స్కూళ్లలో సౌకర్యాలపై ఆరా తీసారు. కాలేజీల ల్యాబ్స్‌లో





కొత్త కంప్యూటర్లు, డైనింగ్ హాల్‌లో కొత్త టేబుళ్లు, ఇతర సామాగ్రి సమకూర్చినందుకు విద్యార్థినిలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ల్యాబులో ఏసీలు ఏర్పాటు చేయాలని కోరిన స్టూడెంట్స్, సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి.. కళాశాల చుట్టూ కలియతిరిగిన మంత్రి, కాలేజీ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి..వారం రోజుల్లో మళ్లీ వస్తానని, కాలేజీ పరిశుభ్రంగా ఉండకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక కాలేజీ వెనకాల కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని అధికారులను ఆదేశించిన మంత్రి కాలేజీ గ్రౌండ్‌లో పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.కాలేజీ, స్నాక్ కిచెన్‌లను, ఆహార సామాగ్రిని పరిశీలించి, భోజనంలో ఏమాత్రం నాణ్యత తగ్గినా, జైలుకే వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. నర్సింగ్ స్టూడెంట్స్ కాలేజీ నుంచి హాస్పిటల్‌కు, హాస్పిటల్ నుంచి కాలేజీకి వెళ్లడానికి కొత్త బస్సు ఏర్పాటు చేయిస్తానని హామి ఇచ్చిన మంత్రి గారు జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 50 బెడ్ల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, వంద బెడ్ల ఏరియా హాస్పిటల్, నర్సింగ్ కళాశాల భవనాలను పరిశీలించారు.

## రాంపూర్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ అందజేసిన పూర్వ విద్యార్థి



రామాయంపేట మేజర్ న్యూస్ : అరకొర వసతులతో నడుస్తున్న పాఠశాలలో పట్టుదలగా చదివిన ఒక విద్యార్థి, తను ప్రయోజకుడయిన తర్వాత తను చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక సాయం చేయాలనుకున్నాడు. రాంపూర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థి జెల్ల శ్రీకాంత్ ఈ మధ్యనే ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నియామకం అయ్యారు. అలా ప్రయోజకుడైన జెల్ల లక్ష్మి యాద గౌడ్ గారి కుమారుడు జెల్ల శ్రీకాంత్ గారు వారి తల్లిదండ్రుల తరపున రాంపూర్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరించడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి యాదగిరి గారు హాజరై శ్రీకాంత్ గౌడ్ గారి సేవాగుణాన్ని కొనియాడారు. గతంలో రాంపూర్ ఉన్నత పాఠశాలకు ప్రింటర్ బహూకరించిన ప్రవీణ్ గారిని ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాలకు అన్ని సౌకర్యాలు సమకూర్చే విషయంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత ముందుకు రావడం చాలా అభినందనీయం అని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ ఇందిర, మాజీ సర్పంచ్ రజిత లక్ష్మణ్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ గౌస్ ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ విద్యార్థుల తల్లిదండ్రులు లయ, రాజు, రాములు గ్రామ యువత స్వామి,ధర్మరాజు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ కోసమే వాటర్ షెడ్ పథకాలు :మంత్రి దామోదర్ రాజనర్సింహ

***( మొదటి పేజి తరువాయి )*** ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు కోటి 56 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే ఆ ఇంటి రూపురేఖలే మారుతాయి అన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వం, ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగు అన్న నినాదంతో ముందుకెళుతుందన్నారు. జిల్లాలో మహిళా విద్య అభివృద్ధి కోసం



శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నదన్నారు.ఈ వాటర్షెడ్ను ఉపయోగించుకొని రానున్న ఐదు సంవత్సరాల్లో పీచేర్యాగడ్ తో పాటు పరిసర గ్రామాల రూపురేఖలు మారుతాయి అన్నారు. వాటర్షెడ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం రంగులు వేయడం సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ఇలాంటి పనులు చేపట్టాలని విద్యార్థులు కోరగా మంత్రిసా



అనుకూలంగా స్పందించారు. త్వరలోనే ప్రభుత్వం ద్వారా ఆయా అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నట్లు విద్యార్థులకు మంత్రి సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో కోహిర్ మండలంలోని గొట్టికర్ పల్లిలో వాటర్షెడ్ పథకం చేపట్టినట్లు,ఈ పథకం ద్వారా ఆ గ్రామంతో పాటు 8 గ్రామాల రూప రేఖలే మారిపోయాయి అన్నారు. వాటర్ షెడ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు జరగడంతో పాటు గ్రామాలలోని రైతులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి స్వయం ఉపాధి పథకాలు కూడా లభిస్తాయని, వాటర్షెడ్ పథకాలతో ఈ ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆర్ డి ఓ రాంరెడ్డి , కోహిర్ తహసీల్దార్ బాలశంకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న హింసను నిలిపివేయాలి : రాష్ట్రపతి పాలన అవసరం విశ్వహిందూ పరిషత్ డిమాండ్





సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్...పశ్చిమ బెంగాల్‌లో హిందువులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న నిరంతర హింసకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషద్ శక్తివంతమైన స్పందన వ్యక్తం చేసింది. ధర్మ ప్రసార రాష్ట్ర సహ సుభాష్ చందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో హిందువుల భద్రత ప్రమాదంలో ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గత వారం రోజులుగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసనల పేరుతో జిహాదీ మూకలు హిందువులపై ఘర్షణాత్మకంగా దాడులు చేస్తూ, మందిరాలు ధ్వంసం, మహిళలపై దురాచారాలు, ఇళ్లు కాల్చివేత వంటి అప్రతిష్టకర ఘటనలకు పాల్పడుతున్నాయని అన్నారు. బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ఓటుబ్యాంకు రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తూ హిందువుల రక్షణపై చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది కేవలం హింస మాత్రమే కాదు, సరిహద్దు భద్రతకు కూడా భారీ పడ్డెబ్బ," అని పేర్కొన్న సుభాష్ చందర్, సిలిగురి కారిడార్ వంటి వ్యూహాత్మక ప్రాంతంలో ఈ విధమైన కార్యకలాపాలు ఘజ్వా ఎజెండా అమలుకే సంకేతమని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి షరియత్ నియమాలను ప్రయోగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు."పరిపాలనలో రాజ్యాంగ విలువలు మరిచిపోతూ, ఓటుబ్యాంకు కోసం హిందువుల భద్రతను తాకట్టు వేయడం విచారకరం," అన్నారు. హిందువులపై దాడిచేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. బెంగాల్ హిందువులను రక్షించాలంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని తొలగించి రాష్ట్రపతి పాలన విధించడం తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వి ఎచ్ పి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్, కార్యదర్శి ప్రకాశ్, సహ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శ్రీధర్ గౌడ్, రవి, బజరంగ్ దళ్ కార్యకర్తలు ప్రభు గౌడ్, మనోజ్, లక్ష్మణ్, మోహన్, తరుణ్, సృజన్, అలాగే బీజేపీ నాయకులు దేశ్ పాండే, మాణిక్యరావు, మందుల నాగరాజు, ద్వారక రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి. నర్సాపూర్ మండల్ చిప్పల తుర్తి కస్తూరిబా బాలికల పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్. రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్అధికారులను ఆదేశించారు.శనివారం నర్సాపూర్ మండల్ చిప్పలతుర్తి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.